ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :161 సోమవారం ఏప్రిల్ 6 2026, పేజీలు - 4 వెల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

## మహిళా రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ముందడుగు

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల పొడిగింపు
- చట్టసభల్లో మహిళలకు 33 శాతం కోటా అమలుకు చారిత్రక నిర్ణయం
- త్వరితగతిన అమలు చేసేలా రాజ్యాంగ సవరణ బిల్లులపై చర్చ
- బడ్జెట్ సమావేశాలను మూడు రోజుల పాటు పొడిగించిన ప్రభుత్వం



ఏప్రిల్ 5 (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. గతంలో ఆమోదం పొందిన నారీ శక్తి వందన్ అధినియం-2023 చట్టాన్ని వీలైనంత త్వరగా అమలులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను ఈ కీలక అంశంపై చర్చించేందుకు మరో మూడు రోజుల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 16, 17, 18 తేదీలలో ఉభయ సభలు ప్రత్యేకంగా సమావేశమై మహిళా కోటా అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణలపై సమగ్రంగా చర్చించనున్నాయి.మహిళా రిజర్వేషన్ల అమలులో ప్రధాన అడ్డంకిగా ఉన్న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో కొత్త జనాభా లెక్కల తర్వాతే ఈ ప్రక్రియ ఉంటుందని భావించినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టి రిజర్వేషన్లను అమలు చేయాలనే ప్రతిపాదనను కేంద్రం పరిశీలిస్తోంది. దీనివల్ల 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే మహిళలకు చట్టసభల్లో ఒక వంతు స్థానాలు కేటాయించే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియలో భాగంగా లోక్‌సభ స్థానాల సంఖ్యను కూడా ప్రస్తుతమున్న 543 నుండి 816కి పెంచే యోచనలో ఉన్నట్లు సమాచారం.లోక్‌సభ స్థానాల సంఖ్య పెరగడం ద్వారా అదనంగా వచ్చే 273 స్థానాలను నేరుగా మహిళలకే కేటాయించే అవకాశం ఉంది. దీనివల్ల ప్రస్తుతం ఉన్న పురుష ప్రతినిధుల స్థానాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండానే మహిళా కోటాను అమలు చేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు రాజ్యసభలో మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ల అమలు అనేది దేశ మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన మాట అని, దానిని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ చారిత్రక మార్పు కోసం అవసరమైన బిల్లులను ఈ పొడిగించిన సమావేశాల్లోనే ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.




ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో ఇటువంటి కీలక బిల్లులను తీసుకురావడాన్ని కాంగ్రెస్ సహా ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. తగిన సంప్రదింపులు జరపకుండా ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపిస్తున్నాయి. అయితే ఇప్పటికే 80 శాతం రాజకీయ పార్టీలతో ఈ విషయంపై చర్చలు జరిపామని, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఈ బిల్లు ఎంతో ఆవశ్యకమని ప్రభుత్వం సమర్థించుకుంటోంది. రాజ్యసభ మరియు శాసన మండలి స్థానాలపై ఈ రిజర్వేషన్ల ప్రభావం ఉండబోదని అధికారులు ప్రాథమికంగా స్పష్టం చేశారు.మహిళా రిజర్వేషన్ల అమలు ద్వారా రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడమే కాకుండా, నిర్ణయాధికారాల్లో వారి పాత్ర మరింత బలోపేతం అవుతుందని సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాల అదుపు, పోషకాహారం, విద్యా వంటి రంగాల్లో మహిళా ప్రతినిధులు మరింత మెరుగైన ఫలితాలు తీసుకురాగలరని భావిస్తున్నారు. ఈ మూడు రోజుల ప్రత్యేక సమావేశాలు ముగిసిన తర్వాత దేశ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉంది. కేంద్రం ప్రవేశపెట్టబోయే ఈ రాజ్యాంగ సవరణ బిల్లులకు ఏయే పార్టీలు మద్దతు ఇస్తాయో వేచి చూడాలి.

## జగ్జీవన్ రామ్ జయంతి నివాళులర్పించిన భట్టి విక్రమార్క



- ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి
- దేశ ప్రజాస్వామ్య పునాదుల బలోపేతంలో ఆయన పాత్ర చిరస్మరణీయం
- సామాజిక సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం

ఖమ్మం, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారత రాజకీయాల్లో అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి, సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడి సేవలను ఆయన స్మరించుకున్నారు. దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర అమోఘమని, ఆయన ఒక గొప్ప స్ఫూర్తిప్రదాత అని ఈ సందర్భంగా కొనియాడారు.కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రామ్ తీసుకున్న అనేక నిర్ణయాలు నేటికీ పాలకులకు ఆదర్శప్రాయంగా ఉన్నాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆయన ప్రదర్శించిన నాయకత్వ పటిమ చారిత్రాత్మకమని గుర్తుచేశారు. ముఖ్యంగా సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. ఆ మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని నేటి తరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.జగ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం ప్రస్తుతం ప్రజా రంజక పాలనను అందిస్తోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. గతంలో ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ సమాజంలో సానుకూల మార్పులకు కారణమవుతున్నాయని అభిప్రాయపడ్డారు. దేశ రక్షణ మరియు వ్యవసాయ రంగాల్లో ఆయన తెచ్చిన మార్పులు అద్భుతమని శ్లాఘించారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేదరికం లేని సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. వారందరూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఖమ్మం నగరంలోని ప్రధాన వీధులన్నీ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలతో సందడిగా మారాయి. దళిత సంఘాల నాయకులు కూడా పెద్ద ఎత్తున హాజరై తమ ఆరాధ్య దైవానికి నివాళులు అర్పించారు. ప్రభుత్వం తరపున అధికారికంగా ఈ వేడుకలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహనీయుల స్మరణతో ఖమ్మం జిల్లాలో నూతనోత్తేజం నెలకొంది.ముగింపులో, బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భట్టి విక్రమార్క పునరుద్ఘాటించారు. బడుగు, బలహీన వర్గాల సాధికారతకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. రాజ్యాంగబద్ధమైన హక్కులను ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లను ఆయన అభినందించారు. మహనీయుల జీవిత విశేషాలను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వివరించడం ద్వారా వారిలో దేశభక్తిని మరియు సామాజిక స్పృహను పెంపొందించవచ్చని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ దాడి




- కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన వినయ్ భాస్కర్
- గ్యారెంటీల అమలులో విఫలమై బీఆర్ఎస్ శ్రేణులపై దాడులకు తెగబడుతున్న ప్రభుత్వం
- హన్మకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటా.. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే రేవంత్ రెడ్డికి సవాల్
- మేడారంలో నాసిరకం పనుల వల్లే చిన్నారి కాలు కోల్పోయాడు: ఎమ్మెల్సీ మధుసూదనాచారి

2

## సేవ్ సింగరేణి...




- మరో ఉద్యమానికి సిద్ధమన్న కల్వకుంట్ల కవిత
- డిపెండెంట్ ఉద్యోగాల విచారణపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సవాల్
- సింగరేణికి ప్రభుత్వం బాకీ ఉన్న రూ. 47 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి
- లిథియం రిఫైనరీ ఒప్పందాల్లో భారీ అవినీతి జరిగిందని తెలంగాణ జాగృతి ఆరోపణ

హన్మకొండ, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, అధికార పక్షమే ప్రభుత్వ కార్యాలయంపై దాడికి దిగడం ప్రజాస్వామ్యంపై దాడి అని మండిపడ్డారు. పక్క రాష్ట్రం తరహా ఫ్యాక్షన్ రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపిందని, ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీస్తుంటే దిక్కుతోచని స్థితిలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు. ఉద్యమ సమయంలో ఇటువంటి దాడులను ఎదుర్కొన్నామని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై

2

## నూతన హైకోర్టు 2027 నాటికి నిర్మాణం పూర్తి

- రాజేంద్రనగర్‌లో జోన్-II భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన
- 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద న్యాయస్థాన సముదాయం
- రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం

2

# ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ దాడి



మెదటి పేజీ తరువాయి

హన్మకొండ, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత కేసీఆర్ గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, అధికార పక్షమే ప్రభుత్వ కార్యాలయంపై దాడికి దిగడం ప్రజాస్వామ్యంపై దాడి అని మండిపడ్డారు. పక్క రాష్ట్రం తరహా ఫ్యాక్షన్ రాజకీయాలకు కాంగ్రెస్ తెరలేపిందని, ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీస్తుంటే దిక్కుతోచని స్థితిలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు. ఉద్యమ సమయంలో ఇటువంటి దాడులను ఎదుర్కొన్నామని, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు. సీఎం హోదాను మరిచి రేవంత్ రెడ్డి అర్భకుడిలా ప్రవర్తిస్తున్నారని, కేరళలో పినరై విజయన్ వంటి జాతీయ నేతపై మాట్లాడే స్థాయి ఆయనకు లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశానని రేవంత్ రెడ్డి నిరూపిస్తే హన్మకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటానని సవాల్ విసిరారు. శాసనసభ, మండలి సమావేశాలు జరుగుతున్నప్పుడు చర్చల్లో పాల్గొనకుండా ఢిల్లీ పర్యటనలు చేయడం సిగ్గుచేటన్నారు. సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు లేవని, సభను సక్రమంగా నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలను మధుసూదనాచారి తప్పుబట్టారు. 2014కు ముందు తెలంగాణ వరి ఉత్పత్తి ఎక్కడ ఉండేదో, 2023 నాటికి దేశంలోనే నంబర్ వన్ కావడానికి కాళేశ్వరం కారణం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరాన్ని ఎండగట్టడం వల్లే నేడు భూగర్భ జలాలు అడుగంటి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారంలో నాసిరకం పనుల వల్ల యువన్ అనే చిన్నారి కాలు కోల్పోవడానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని, తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేడారంలో సీఎం మరియు మంత్రులు కేవలం వాటాల కోసమే క్యాంపులు పెట్టారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులపై మధుసూదనాచారి ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారో ఘన్‌పూర్ ప్రజల చేత రెఫరెండం నిర్వహించాలని, ఆయన చిల్లరగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారిన ప్రతి ఎమ్మెల్యే విషయంలో ఇదే విధానం ఉండాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే హాస్టళ్లలో కల్తీ భోజనం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోందని, మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణ కేవలం రెండు రోజుల హడావిడికే పరిమితమైందని విమర్శించారు. మొగళ్లపల్లి మండలం కొక్కిశాలలో క్రేన్ బావిలో పడి ముగ్గురు చనిపోయినా ఒక్క ప్రజాప్రతినిధి కూడా పరామర్శించకపోవడం వారి చిత్తశుద్ధిని చాటుతోందని ధ్వజమెత్తారు. మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాతల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు ఎగవేతలు, కరెంటు కోతలతో రైతులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. మార్కెట్‌లో రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదని, ఫలితంగా దిగుబడి తగ్గి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు, ప్రజా పీడనలా మారిందని నేతలు విమర్శించారు. ఈ ప్రెస్ మీట్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా పక్షాన ఉండి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

# సేవ్ సింగరేణి



మెదటి పేజీ తరువాయి

నిప్పులు చెరిగారు. సీఎం హోదాను మరిచి రేవంత్ రెడ్డి అర్భకుడిలా ప్రవర్తిస్తున్నారని, కేరళలో పినరై విజయన్ వంటి జాతీయ నేతపై మాట్లాడే స్థాయి ఆయనకు లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేశానని రేవంత్ రెడ్డి నిరూపిస్తే హన్మకొండ చౌరస్తాలో ఉరి వేసుకుంటానని సవాల్ విసిరారు. శాసనసభ, మండలి సమావేశాలు జరుగుతున్నప్పుడు చర్చల్లో పాల్గొనకుండా ఢిల్లీ పర్యటనలు చేయడం సిగ్గుచేటన్నారు. సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు లేవని, సభను సక్రమంగా నిర్వహించడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలను మధుసూదనాచారి తప్పుబట్టారు. 2014కు ముందు తెలంగాణ వరి ఉత్పత్తి ఎక్కడ ఉండేదో, 2023 నాటికి దేశంలోనే నంబర్ వన్ కావడానికి కాళేశ్వరం కారణం కాదా అని ప్రశ్నించారు. కాళేశ్వరాన్ని ఎండగట్టడం వల్లే నేడు భూగర్భ జలాలు అడుగంటి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారంలో నాసిరకం పనుల వల్ల యువన్ అనే చిన్నారి కాలు కోల్పోవడానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని, తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేడారంలో సీఎం మరియు మంత్రులు కేవలం వాటాల కోసమే క్యాంపులు పెట్టారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులపై మధుసూదనాచారి ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారో ఘన్‌పూర్ ప్రజల చేత రెఫరెండం నిర్వహించాలని, ఆయన చిల్లరగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పార్టీ మారిన ప్రతి ఎమ్మెల్యే విషయంలో ఇదే విధానం ఉండాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే హాస్టళ్లలో కల్తీ భోజనం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతింటోందని, మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణ కేవలం రెండు రోజుల హడావిడికే పరిమితమైందని విమర్శించారు. మొగళ్లపల్లి మండలం కొక్కిశాలలో క్రేన్ బావిలో పడి ముగ్గురు చనిపోయినా ఒక్క ప్రజాప్రతినిధి కూడా పరామర్శించకపోవడం వారి చిత్తశుద్ధిని చాటుతోందని ధ్వజమెత్తారు. మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నదాతల పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు ఎగవేతలు, కరెంటు కోతలతో రైతులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. మార్కెట్‌లో రైతులకు సకాలంలో ఎరువులు అందడం లేదని, ఫలితంగా దిగుబడి తగ్గి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు, ప్రజా పీడనలా మారిందని నేతలు విమర్శించారు. ఈ ప్రెస్ మీట్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా పక్షాన ఉండి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు

# నూతన హైకోర్టు 2027 నాటికి నిర్మాణం పూర్తి




హైదరాబాద్, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో నిర్మిస్తున్న నూతన హైకోర్టు భవన సముదాయం పనులు 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన హైకోర్టు జోన్-×× భవన సముదాయం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ప్రారంభించగా, పలువురు గౌరవ సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కేవలం హైకోర్టు భవనమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో మరో 49 కోర్టులు మరియు నివాస భవనాల నిర్మాణ ప్రాజెక్టులను ప్రభుత్వం చేపట్టిందని వెల్లడించారు. 2023 డిసెంబర్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకున్న అత్యంత కీలకమైన నిర్ణయాలలో నూతన హైకోర్టు భవన నిర్మాణ నిర్ణయం ఒకటి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం రాజేంద్రనగర్ ప్రాంతంలో 100 ఎకరాలకు పైగా భూమిని కేటాయించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం జోన్-× లో నిర్మాణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని, తాజాగా జోన్-×× కింద న్యాయమూర్తులు మరియు సిబ్బంది నివాస భవనాలకు శంకుస్థాపన జరిగిందని పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి అన్ని పనులను పూర్తి చేసి, ఈ అత్యాధునిక భవన సముదాయాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థకు అవసరమైన అత్యుత్తమ వసతులను కల్పించడం కార్యనిర్వాహక వ్యవస్థ యొక్క బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. రాబోయే కాలంలో ఈ నూతన హైకోర్టు భవనం దేశంలోనే అతిపెద్ద మరియు ఆధునిక వసతులు కలిగిన న్యాయస్థానాలలో ఒకటిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో శాసన వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ మరియు న్యాయవ్యవస్థ పరస్పర గౌరవం మరియు సహకారంతో పనిచేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సామాన్య పౌరులకు న్యాయం లభించే చివరి వేదిక కోర్టులేనని, అటువంటి పవిత్రమైన ప్రాజెక్టులో భాగస్వామి కావడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా, అత్యున్నత ప్రమాణాలతో ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్నామని, ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాదని, న్యాయానికి ప్రతిరూపమని ఆయన కొనియాడారు. పేదలు, అణగారిన వర్గాలు మరియు బలహీన వర్గాల కోసం ఈ నూతన హైకోర్టు భవనం న్యాయం మరియు ప్రజాస్వామ్యానికి చిహ్నంగా నిలుస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు భవనాన్ని నిర్మించడం అంటే అన్ని వర్గాల ప్రజలకు న్యాయాన్ని అందించే ఒక పవిత్ర స్థలాన్ని సృష్టించడమేనని ఆయన అభివర్ణించారు. దేశంలోని అత్యుత్తమ న్యాయ కోవిదుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం విశేషమని, ఇది ప్రజాస్వామ్య విలువల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతోందని చెప్పారు. ఈ చారిత్రాత్మక సందర్భం హైదరాబాద్ నగరానికి గర్వకారణమని, రాబోయే వంద సంవత్సరాల పాటు ప్రజల అవసరాలను తీర్చే విధంగా ఈ మైలురాయి సంస్థ నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ బలోపేతం కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు రాష్ట్రంలో సుపరిపాలనకు సంకేతమని ముఖ్యమంత్రి తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న 49 కోర్టులు జిల్లా మరియు మండల స్థాయిలలో న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తాయని ఆయన వివరించారు. రాజేంద్రనగర్‌లోని ఈ విస్తారమైన సముదాయం అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలతో రూపుదిద్దుకుంటోందని, దీనివల్ల న్యాయవాదులకు మరియు కక్షిదారులకు మెరుగైన వాతావరణం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గడువులోగా పూర్తి చేసేలా పనులను నిరంతరం పర్యవేక్షిస్తామని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. న్యాయవ్యవస్థ యొక్క స్వతంత్రతను గౌరవిస్తూనే, అవసరమైన అన్ని వనరులను సమకూర్చడంలో ప్రభుత్వం వెనకాడబోదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నూతన ప్రాంగణం తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తుందని ఆయన అన్నారు. న్యాయం కోసం వేచి చూసే బాధితులకు త్వరితగతిన పరిష్కారాలు లభించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఈ భవన సముదాయంలో అనుసంధానం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు మరియు ఇతర ఉన్నతాధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, తెలంగాణ అభివృద్ధిలో న్యాయవ్యవస్థ పాత్రను కొనియాడారు. ఈ బృహత్ కార్యం విజయవంతంగా పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు.

# జగ్జీవన్ రామ్ జయంతి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు

**-దేశాభివృద్ధిలో బాబూ జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయం**

**-వ్యవసాయ ఆధునీకరణ, ఆహార భద్రతలో ఆయన సేవలు అమోఘం**

**-కార్మిక సంస్కరణలు, సామాజిక న్యాయానికి ఆయన ఒక నిదర్శనం**





అమరావతి, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళు లర్పించారు. ఉండవల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. దేశ రాజకీయ చరిత్రలో అణగారిన వర్గాల గొంతుకగా, సామాజిక సమానత్వం కోసం నిరంతరం శ్రమించిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కొనియాడారు. ఆయన ఆశయాల బాటలో పయనించడమే ఆ మహనీయుడికి మనం ఇచ్చే అసలైన నివాళి అని చంద్రబాబు పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో దేశంలో వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా దేశం తీవ్ర ఆహార సంక్షోభంలో ఉన్న తరుణంలో, తన సమర్థవంతమైన నిర్ణయాలతో దేశాన్ని గట్టెక్కించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేవలం వ్యవసాయమే కాకుండా, పారిశ్రామిక రంగానికి సంబంధించి ఆయన చేసిన సంస్కరణలు దేశాభివృద్ధికి బలమైన పునాదులు వేశాయని గుర్తుచేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పలు చట్టాలు నేటికీ కోట్లాది మందికి రక్షణగా నిలుస్తున్నాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఉదహరించారు. కార్మిక రంగంలో జగ్జీవన్ రామ్ తెచ్చిన విప్లవాత్మక మార్పులను చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. పారిశ్రామిక వివాదాల చట్టం, కనీస వేతనాల నిర్ణయం, ప్రావిడెంట్ ఫండ్ వంటి కీలకమైన సంస్కరణలను అమలు చేయడం ద్వారా కార్మిక లోకానికి ఆయన దేవుడిగా మారారని కొనియాడారు. అణగారిన వర్గాల ఆర్థిక స్వావలంబన కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. దేశ రక్షణ మంత్రిగా కూడా ఆయన అందించిన సేవలు చారిత్రాత్మకమని, క్లిష్ట సమయాల్లో ఆయన ప్రదర్శించిన నాయకత్వ పటిమ అమోఘమని ముఖ్యమంత్రి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఇతర ముఖ్య నాయకులు కంచర్ల శ్రీకాంత్, ఉండవల్లి శ్రీదేవి, పిల్లి మాణిక్యాలరావు, పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు. వీరందరూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దేశవ్యాప్తంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకుంటున్న వేళ, ఆయన ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున దళితుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, సామాజిక న్యాయం దిశగా మరిన్ని పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహనీయుల జీవితాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని చంద్రబాబు అన్నారు. జగజ్జీవన్ రామ్ గారు ఏ రంగంలో బాధ్యతలు చేపట్టినా అక్కడ తనదైన ముద్ర వేశారని, అంకితభావంతో పనిచేయడం ఆయన గొప్పదనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు మరియు అధికారులు బాబూ జగ్జీవన్ రామ్ స్మరణతో తమ నిబద్ధతను చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఈ వేడుక సామాజిక స్పృహను మరియు మహనీయుల పట్ల ఉన్న గౌరవాన్ని చాటిచెప్పింది

# శ్రీకాకుళంలో ఘనంగా నివాళులర్పించిన మంత్రి

**-సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడు బాబూ జగజ్జీవన్ రామ్**

**-అరసవల్లి కూడలి వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన మంత్రి**

**-దళితుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కింజరాపు అచ్చెన్నాయుడు**

3

# శ్రీకాకుళంలో ఘనంగా నివాళులర్పించిన మంత్రి




శ్రీకాకుళం, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొని, నగరంలోని అరసవల్లి కూడలి వద్ద ఉన్న జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సన్ రైజ్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అలుపెరగని పోరాట యోధుడు జగజ్జీవన్ రామ్ అని, ఆయన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని మంత్రి కొనియాడారు. రక్షణ, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రిగా జగజ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. దేశం ఆహార సంక్షోభంలో ఉన్నప్పుడు మరియు యుద్ధ సమయాల్లో ఆయన ప్రదర్శించిన సమర్థత మరువలేనిదని కొనియాడారు. ఏప్రిల్ నెల విశిష్టతను వివరిస్తూ, ఈ మాసం జగజ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే మరియు నారా చంద్రబాబు నాయుడు వంటి ముగ్గురు మహానుభావులు జన్మించిన మాసమని పేర్కొన్నారు. శ్రీకాకుళంలో ఇప్పటికే అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, పూలే విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నామని, యువత ఈ మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి దళిత వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. దివంగత నేత ఎన్టీఆర్ నుండి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు దళితుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. గతంలో పున్నయ్య కమిషన్ చేసిన 42 సిఫార్సుల్లో 27 జీవోలను అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తుచేశారు. దళితుల సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం వివక్ష లేని పాలనను అందిస్తోందని, వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, తాము బీసీ మంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేసిన బీసీ భవన్‌ను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. కేవలం ఐదు శాతం పనులు కూడా పూర్తి చేయకుండా గాలికి వదిలేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే మిగిలిన పనులను పూర్తి చేసి ప్రారంభించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎన్డీయే కూటమి నాయకులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహనీయుల విగ్రహాల ఏర్పాటుతో పాటు వారి ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు. దళిత వాడల్లో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ జయంతి వేడుకలు కేవలం ఒక రోజు ఉత్సవాలుగా కాకుండా, వారి స్ఫూర్తిని నిత్యం కొనసాగించేలా ఉండాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మరియు అధికారులు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ వేడుకతో శ్రీకాకుళం నగరంలో పండగ వాతావరణం నెలకొంది.







# సిలిండర్ పేలుడు

**-నలుగురు కార్మికుల దుర్మరణం**
**-దాద్రా నగర్ హవేలీలోని గ్యాస్ గిడ్డంగిలో ఘోర ప్రమాదం**
**-నైట్రోజన్ రీఫిల్లింగ్ చేస్తుండగా పేలిన సిలిండర్.. ఐదుగురికి గాయాలు**
**-భారీ శబ్దంతో కంపించిన పరిసర ప్రాంతాలు.. విచారణకు ఆదేశం**



సెల్వాస్, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రా నగర్ హవేలీలో శనివారం ఉదయం ఒక భయంకరమైన గ్యాస్ పేలుడు సంభవించింది. సెల్వాస్ పరిధిలోని దేమానీ రోడ్డులో ఉన్న ఒక నైట్రోజన్ గ్యాస్ గిడ్డంగిలో సిలిండర్లను రీఫిల్ చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో గిడ్డంగి మేనేజర్‌తో సహా నలుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు ధాటికి గిడ్డంగిలోని ఒక భాగం పూర్తిగా ధ్వంసమై, శిథిలాలు రోడ్డుపైకి ఎగిరిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు మరియు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికులు నైట్రోజన్ గ్యాస్ సిలిండర్లను నింపుతున్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. అకస్మాత్తుగా ఒక సిలిండర్ భారీ శబ్దంతో పేలిపోవడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేసింది. పేలుడు తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, సుమారు 30 మీటర్ల దూరం వరకు ఆ శబ్దం వినిపించింది. పేలుడు ధాటికి భూమి కంపించినట్లు అనిపించడంతో స్థానికులు భూకంపం వచ్చిందేమోనని భయాందోళనలకు గురయ్యారు. ఆ సమయంలో రోడ్డుపై వెళ్తున్న పాఠశాల విద్యార్థులు మరియు పాదచారులు ప్రాణ భయంతో పరుగులు తీశారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మరియు రెస్క్యూ టీమ్స్ శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసి, గాయపడిన ఐదుగురిని తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మృతుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించిన అధికారులు, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గిడ్డంగిలో భద్రతా ప్రమాణాల పాటించకపోవడం వల్లే ఈ స్థాయిలో ప్రాణ నష్టం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఉన్నతాధికారులు సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. గిడ్డంగి యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘోర ప్రమాదంపై యంత్రాంగం నిష్పక్షపాత విచారణకు ఆదేశించింది. సిలిండర్ రీఫిల్లింగ్ ప్రక్రియలో ఏవైనా సాంకేతిక లోపాలు ఉన్నాయా లేదా సిబ్బంది నిర్లక్ష్యం కారణమా అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. గిడ్డంగికి అవసరమైన అనుమతులు ఉన్నాయా మరియు అక్కడ అగ్నిమాపక భద్రతా పరికరాలు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. ప్రాథమిక విచారణలో కొన్ని భద్రతా ఉల్లంఘనలు జరిగినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయని పోలీసులు పేర్కొన్నారు. నివేదిక అందిన తర్వాత బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది. పారిశ్రామిక ప్రాంతాల్లో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గ్యాస్ గిడ్డంగి లోపల ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనులు నిర్వహించడం వల్లే నలుగురు నిరుపేద కార్మికులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించాలని, అలాగే గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ ఘటన సెల్వాస్ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది. విచారణలో తేలే అంశాల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు వెల్లడించారు.



# కేరళలో కాంగ్రెస్ గ్యారెంటీలు మల్లికార్జున ఖర్గే భారీ ప్రకటన

**-ఇందిరా గ్యారెంటీల పేరుతో సంక్షేమ పథకాల వెల్లువ**
**-మహిళలకు ఉచిత ప్రయాణం మరియు విద్యార్థినులకు ఆర్థిక సాయం**
**-యువ పారిశ్రామికవేత్తలకు రూ. 5 లక్షల వడ్డీ లేని రుణాలు**



ఇడుక్కి, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): కేరళలోని ఇడుక్కిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ప్రకటనలు చేశారు. కేరళ ప్రజలకు స్పష్టమైన, ప్రజా కేంద్రీకృత ప్రత్యామ్నాయాన్ని చూపుతూ 'ఇందిరా గ్యారెంటీలను' ఆయన ప్రకటించారు. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల వివరాలను ఆయన వెల్లడించారు. ఈ గ్యారెంటీలలో భాగంగా సంక్షేమ పెన్షన్లను రూ. 3,000 కు పెంచుతామని, అలాగే మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాందీ పేరుతో రూ. 25 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెడతామని ఖర్గే హామీ ఇచ్చారు. అణగారిన వర్గాల ఆర్థిక భద్రతకు తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ కేఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని ఖర్గే ప్రకటించారు. కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు నెలకు రూ. 1,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. యువతను ప్రోత్సహించేందుకు యువ పారిశ్రామికవేత్తలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కేరళ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం మరియు కొత్త ఉద్యోగాల సృష్టి తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. యువతకు, స్టార్టప్‌లకు మరియు వ్యాపారవేత్తలకు పూర్తి మద్దతు ఇస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని మల్లికార్జున ఖర్గే వెల్లడించారు. కేరళలో అత్యంత కీలకమైన రబ్బరు సాగు చేసే రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, రబ్బరు బేస్ ధరను రూ. 300 గా నిర్ణయిస్తామని హామీ ఇచ్చారు. పారదర్శకమైన మరియు అవినీతి రహిత పాలనను అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో తమ పార్టీ ముందుంటుందని తెలిపారు. కేరళ అభివృద్ధికి యుడిఎఫ్ కూటమి మాత్రమే సరైన మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో శాంతి, సామరస్యాలను పునరుద్ధరిస్తామని ఖర్గే స్పష్టం చేశారు. విద్వేష రాజకీయాలకు తావులేకుండా అందరినీ కలుపుకుని పోయే పాలనను అందిస్తామని చెప్పారు. కేరళ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ మేనిఫెస్టోను రూపొందించామని, ఇది కేవలం ఎన్నికల హామీ మాత్రమే కాదని, ప్రజలకు ఇచ్చే వాగ్దానమని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామికాభివృద్ధికి మరియు మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సభలో పెద్ద ఎత్తున పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ప్రజలు ఖర్గే ప్రకటించిన గ్యారెంటీలపై హర్షం వ్యక్తం చేశారు. కేరళలో మార్పు రావాల్సిన సమయం ఆసన్నమైందని ఖర్గే పిలుపునిచ్చారు. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ఆయన గుర్తుచేశారు. రైతులకు, మహిళలకు మరియు యువతకు అండగా నిలిచే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇడుక్కి సభలో ప్రజల నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే కేరళలో యుడిఎఫ్ విజయం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ గ్యారెంటీలు కేరళ భవిష్యత్తును మార్చబోతున్నాయని, ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే తమ అంతిమ ధ్యేయమని ఖర్గే తన ప్రసంగాన్ని ముగించారు.








# ఆగ్రాలో భర్త దారుణ హత్య భార్య, ప్రియుడు అరెస్ట్

**-వివాహేతర సంబంధం నేపథ్యంలో ఘాతుకం**
**-మద్యం సీసా క్యూఆర్ కోడ్‌తో దొరికిన నిందితులు**
**-పచ్చబొట్టు ఆధారంగా మృతదేహం గుర్తింపు**



ఆగ్రా, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లా సయ్యాన్ ప్రాంతంలో ఒక మహిళ తన వివాహేతర సంబంధానికి అడ్డంగా ఉన్నాడన్న కారణంతో, ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన ఉదంతం కలకలం రేపింది. ఏప్రిల్ 1వ తేదీన సగం కాలిన స్థితిలో ఉన్న ఒక వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులకు మృతదేహం ముఖం గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వివరాల సేకరణ సవాల్‌గా మారింది. అయితే మృతుడి ముంజేతిపై ఉన్న పచ్చబొట్టును క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, అది లోకేంద్ర అనే వ్యక్తికి చెందినదిగా గుర్తించి దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసును ఛేదించేందుకు పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. నేర స్థలంలో లభ్యమైన మద్యం సీసాలు, కొన్ని కాగితపు ముక్కలను పోలీసులు కీలక ఆధారాలుగా సేకరించారు. ఆ కాగితపు ముక్కలు ఒక పండ్ల వ్యాపారి వినియోగించేవని గుర్తించిన పోలీసులు, మద్యం సీసాలపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అవి ఎక్కడ కొనుగోలు చేశారో కనుగొన్నారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా, నిందితుల కదలికలు స్పష్టంగా రికార్డయ్యాయి. మృతుడి సోదరుడు కూడా లోకేంద్ర చివరిసారిగా మహేంద్ర ప్రజాపతితో కలిసి వెళ్లినట్లు చెప్పడంతో పోలీసులు ఆ దిశగా విచారణ జరిపారు. పోలీసుల విచారణలో లోకేంద్ర భార్యకు, మహేష్ ప్రజాపతికి మధ్య గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉన్నట్లు తేలింది. ఈ విషయం ఇటీవల లోకేంద్రకు తెలియడంతో దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. తన సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని భావించిన భార్య, ప్రియుడు మహేష్‌తో కలిసి భర్తను వదిలించుకోవాలని కుట్ర పన్నింది. పథకం ప్రకారం, ఏప్రిల్ 1న లోకేంద్ర ఇంటి నుండి బయటకు రాగానే భార్య తన ప్రియుడికి ఫోన్ చేసి సమాచారం అందించింది. వెంటనే మహేష్ తన స్నేహితుడు ధర్మవీర్‌తో కలిసి లోకేంద్రను మార్గమధ్యలో కలిసి, మద్యం సేవించడానికి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లారు. మద్యం సేవించి లోకేంద్ర స్పృహ కోల్పోయిన సమయంలో, మహేష్ మరియు ధర్మవీర్ కలిసి అతడి గొంతు నులిమి హత్య చేశారు. హత్య చేసిన అనంతరం ఎటువంటి ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు, మృతదేహంపై పెట్రోల్ పోసి గడ్డి కప్పి నిప్పంటించారు. మృతదేహం సగం కాలిన తర్వాత నిందితులు అక్కడి నుండి పరారయ్యారు. పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల మూలాలను కనిపెట్టారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, వివాహేతర సంబంధం కారణంగానే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు వారు పోలీసుల ఎదుట నేరాన్ని అంగీకరించారు. ఈ క్రూరమైన హత్యకు పాల్పడిన లోకేంద్ర భార్య, ప్రియుడు మహేష్ ప్రజాపతి, మరియు అతడికి సహకరించిన ధర్మవీర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, వారిని స్థానిక కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం వారికి రిమాండ్ విధించడంతో ముగ్గురు నిందితులను జైలుకు తరలించారు. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు, అక్రమ సంబంధాలు ఎలా ప్రాణాలు తీస్తున్నాయో ఈ ఘటన మరోసారి నిరూపించింది. అత్యంత చాకచక్యంగా వ్యవహరించి కేసును ఛేదించిన పోలీస్ బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.



# కొమురవెల్లిలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మనప్రజాప్రతినిధి//జనగామ:జనగామ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మరియు కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్,ఆదేశానుసారం ఆదివారం రోజున కొమురవెల్లిలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని కొమురవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.లింగంపల్లి కనకరాజు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం లింగంపల్లి కనకరాజు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో జగ్జీవన్ రామ్,పాత్ర అమోఘమని, ముఖ్యంగా సామాజిక న్యాయం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.ఆయన సాదాసీదా జీవనం, ఉన్నతమైన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్ ,సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 05,: చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సర్పంచ్ రంగయ్య గారి రాజిరెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి , రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈ సందర్భంగా వారు రాజిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసి వారి కొత్త ఇంటిలో సుఖశాంతులు ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమం లో మండలాధ్యక్షులు నారాయణరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు సినియర్ నాయకులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఘన నివాళులు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.ఆదివారం బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రావు భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి, సమాన హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.బాబు జగ్జీవన్ రావు జీవితం మనకు క్రమశిక్షణ, కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని స్పష్టంగా తెలియజేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రజలకు సేవ చేయడం పోలీసు శాఖ ముఖ్య కర్తవ్యమని, సమాజంలో శాంతి భద్రతలు కాపాడుతూ ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీ నరసింహ చారి, అర్ఎస్ఐ లు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



మనప్రజాప్రతినిధి/వేములవాడ :వేములవాడ అర్బన్ మండల పరిధిలోని చంద్రగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని, 'బాబుజీ' డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన పడ్డ కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారుఈ కార్యక్రమంలోముత్త సంజన మహేష్ గ్రామ సర్పంచ్ఈర్నాల రాజు ఉప సర్పంచ్పూసాల సంతోష్ వార్డు సభ్యులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొని బాబుజీకి నివాళులు అర్పించారు. భారత రాజకీయాల్లో ఆయన చూపిన నిబద్ధత, సమసమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని సర్పంచ్ పేర్కొన్నారు.

# గురువన్న పేట గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి మండలం, గురన్నపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద భారత మాజీ ఉప ప్రధాని,అణగారిన వర్గాల ఆశాజ్యోతి, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికీ గ్రామ సర్పంచ్ బుడిగే జహంగీర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి,జగ్జీవన్ రామ్,చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ బుడిగే జహంగీర్ గౌడ్ మాట్లాడుతూ,దేశ అభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్, చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.సామాజిక సమానత్వం కోసం,అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ఆయన పడ్డ శ్రమను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా దేశంలో హరిత విప్లవం తీసుకురావడంలో మరియు వ్యవసాయ రంగం బలోపేతం చేయడంలో ఆయన పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సతీష్ వార్డు సభ్యులు,గ్రామ యువకులు మకిలి నవీన్,బాల కనకయ్య,అనిల్,శ్రీశైలం,అఖిల్ సాయి,మరియు పంచాయితీ సిబ్బంది, పాల్గొని జగ్జీవన్ రామ్ కి నివాళులర్పించారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 05:భారత మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాకిరణం డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను చేగుంట మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం అచంచల సంకల్పంతో పోరాడిన మహానుభావుడని కొనియాడారు.దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచే స్ఫూర్తిదాయక గాథగా నిలిచిందన్నారు. ఆయన ప్రతిష్ఠించిన న్యాయం, సమానత్వం, సేవ అనే విలువలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు.ఆయన ఆశయాల సాధనలో సమాన హక్కులు, సామాజిక న్యాయం పరిపుష్టి చెందేలా అందరూ ఐక్యంగా, సంకల్పబద్ధంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,ఉప సర్పంచ్ ఎండి రఫీ గ్రామ వార్డు మెంబర్లు., ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి,అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పొట్టి విష్ణు కుమార్. ఎర్ర యాదగిరి. ఎం నాగరాజు. మద్దూరి రాజు. పక్క బాలేష్. మ్యాటర్ నవీన్. బక్క జీవన్. బక్క నరేష్. ఎర్ర వెంకట్. తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



మునిపల్లి మండల రిపోర్టర్ ఏప్రిల్ 05//(మన ప్రజా ప్రతినిధి):భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను మునిపల్లి మండలం లోని పెద్ద చల్మెడ గ్రామంలో (బాబు జగ్జీవన్ రావ్ యూత్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నూతనంగా నిర్వహిస్తున్న విగ్రహం స్థలంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ ప్రసాద్ మాదిగ గ మాట్లాడుతూ.. "దేశాభివృద్ధిలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కేంద్ర మంత్రిగా, ఉపప్రధానిగా ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశ గమనాన్ని మార్చాయని, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో ఆయన తీసుకొచ్చిన మార్పులు హరిత విప్లవానికి బాటలు వేశాయని గుర్తుచేశారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని" వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ ప్రసాద్ మాదిగ మార్పు కళా మండలి కళాకారుడు నరేంద్ర మాదిగ పెద్దచెల్మెద 9 వ వార్డు సభ్యులు రావి అన్న అంతారం కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మణిరత్నం మాదిగ , పెద్ద చెల్మెడ యూత్ కాంగ్రెస్ విజయ్ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు స్థానిక నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను గ్రామస్థాయికి తీసుకెళ్తామని నాయకులు మరియు యువకులు ప్రతిజ్ఞ చేశారు.

# మెదక్‌లో ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు




మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 05,:మెదక్ పట్టణంలోని గోల్కొండ వీధిలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బాబు జగ్జీవన్ రామ్ కార్యవర్గ సభ్యుడు గిద్దకింది ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికై, అనంతరం కార్మిక, రైల్వే తదితర కీలక శాఖల్లో మంత్రి పదవులు నిర్వహించి, ఉప ప్రధానిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. దేశ పరిపాలనలో ఆయన చూపిన దక్షత భారతదేశానికి మార్గదర్శకంగా నిలిచిందని, కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు లక్ష్మణ్ కుమార్, చిరంజీవి, సురేష్, బంటు, రోహిత్, నాగేంద్రబాబు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# టీఎస్ యుటిఎఫ్, కి పాకాల శంకర్ గౌడ్ రాజీనామా



మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్ల ఏప్రిల్, 05:తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ బాధ్యతలకు మరియు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పాకాల శంకర్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా మరియు రాష్ట్ర కమిటీల తీరుపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటీవల జిల్లా కమిటీలో చోటుచేసుకున్న పరిణామాలు, వాటిపై రాష్ట్ర కమిటీ వ్యవహరించిన తీరు ఆశించిన విధంగా లేదని ఆయన విమర్శించారు.సంఘ నియమాల కంటే నేటి నాయకుల్లో వ్యక్తిగత స్వార్థం, పదవీ కాంక్ష, కుల రాజకీయాలు పెరిగాయని ఆయన ఆరోపించారు. ఉపాధ్యాయుల సమస్యలను, వారి సంక్షేమాన్ని పక్కన పెట్టి, కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే సంఘం పనిచేస్తూ సామాన్య ఉపాధ్యాయులను మోసం చేస్తోందని మండిపడ్డారు.గత పది సంవత్సరాలుగా దాచురి రామిరెడ్డి, నాగటి నారాయణ వంటి మహానాయకుల స్ఫూర్తితో సంఘ అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేశానని శంకర్ గౌడ్ గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశానని, ప్రస్తుత పరిస్థితుల్లో కొనసాగలేక తప్పుకుంటున్నానని వివరించారు."నా భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తాను. గత దశాబ్ద కాలంగా నా ఉద్యమ ప్రస్థానంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు." పాకాల శంకర్ గౌడ్

# ఆగ్రాలో భర్త దారుణ హత్య భార్య, ప్రియుడు అరెస్ట్

ఆగ్రా, ఏప్రిల్ 05 (మనప్రజాప్రతినిధి): ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లా సయ్యాన్ ప్రాంతంలో ఒక మహిళ తన వివాహేతర సంబంధానికి అడ్డంగా ఉన్నాడన్న కారణంతో, ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన ఉదంతం కలకలం రేపింది. ఏప్రిల్ 1వ తేదీన సగం కాలిన స్థితిలో ఉన్న ఒక వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులకు మృతదేహం ముఖం గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వివరాల సేకరణ సవాల్‌గా మారింది. అయితే మృతుడి ముంజేతిపై ఉన్న పచ్చబొట్టును క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, అది లోకేంద్ర అనే వ్యక్తికి చెందినదిగా గుర్తించి దర్యాప్తును వేగవంతం చేశారు.ఈ కేసును ఛేదించేందుకు పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. నేర స్థలంలో లభ్యమైన మద్యం సీసాలు, కొన్ని కాగితపు ముక్కలను పోలీసులు కీలక ఆధారాలుగా సేకరించారు. ఆ కాగితపు